# నేడు రాష్ట్ర అవతరణ దినోత్సవం

**-ఖమ్మంలో భట్టి... భద్రాద్రిలో తుమ్మల**
**-నియోజక వర్గాల వారీగా రాజీవ్ యువ వికాస్ యూనిట్ల మంజూరీ**





**ప్రజాపక్షం/ ఖమ్మం :** తెలంగాణ రాష్ట్ర 11వ అవతరణ దినోత్సవాన్ని ఉమ్మడి ఖమ్మంజిల్లాలో ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. అవతరణ దినోత్సవ సందర్భంగా ఖమ్మం పరేడ్ మైదానంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రసంగించనున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు సంబంధించి రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో సాయంత్రం నాలుగు గంటలకు నియోజక వర్గాల వారీగా అవతరణ దినోత్సవ వేడుకలను ఆయా శాసన సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఖమ్మం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. ఖమ్మంజిల్లాకు సంబంధించి సత్తుపల్లి నియోజ వర్గ పరిధిలో సత్తుపల్లిలోని రాణి ఫంక్షన్ హాల్, వైరాలో కమ్మ వారి కళ్యాణ మండపం, మధిరలో రిక్రియేషన్ క్లబ్, ఖమ్మంలో భక్తరామదాసు కళా క్షేత్రం, పాలేరులో టిసివిరెడ్డి ఫంక్షన్ హాల్‌లో కార్యక్రమాలు జరుగుతాయని రాజీవ్ యువ వికాస్ యూనిట్ల మంజూరు పత్రాలు అందజేయడంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. స్థానిక ఎంఎల్ఏలు సందేశాన్ని ఇవ్వనున్నారు. ఆయా నియోజక వర్గ అధికారులు ఈ కార్యక్రమ నిర్వహణలో పాలు పంచుకోవాలని కలెక్టర్లు సూచించారు.










www.prajapaksham.in
ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
సోమవారం | 02 | జూన్ | 2025
పేజీలు 6








# నేడు పోటు ప్రసాద్ స్మారక స్తూపావిష్కరణ

**-హాజరుకానున్న పువ్వాడ**



**ప్రజాపక్షం/ ఖమ్మం :** అమరజీవి భారత కమ్యూనిస్టు పార్టీ ఖమ్మంజిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ స్మారక స్తూపావిష్కరణ సోమవారం 10 గంటలకు నిర్వహించనున్నట్లు సిపిఐ ఖానాపురం హవేలీ కార్యదర్శి ఏనుగు గాంధీ నేడొక ప్రకటనలో తెలిపారు. సుదీర్ఘ కాలం పాటు కమ్యూనిస్టులో పనిచేసి పలు ఉద్యమాలకు నాయకత్వం వహించిన పోటు ప్రసాద్ స్మారక స్తూపాన్ని సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ శాసన సభ్యుడు పువ్వాడ నాగేశ్వరరావు ఆవిష్కరించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, నగర కార్యదర్శి ఎస్‌కె జానిమియా, జిల్లా కార్యవర్గ సభ్యులు బిజి క్లెమెంట్, మహ్మద్ సలాం, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నానబాల రామకృష్ణ తదితరులు పాల్గొంటారని గాంధీ తెలిపారు.

**హవేలీ మహాసభ :**

ఖానాపురం హవేలీ ఏరియా సిపిఐ మహాసభ ఈనెల రెండున సోమవారం ఉదయం 11 గంటలకు పాత మమత మెడికల్ కళాశాల రోడ్డులోని సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్‌లో జరుగుతుందని ఈ మహాసభలో సిపిఐ రాష్ట్ర, జిల్లా, నగర నాయకులు పాల్గొంటారని ఆయన తెలిపారు.




# నేటి ప్రజావాణి రద్దు

**ప్రజాపక్షం/ ఖమ్మం :** సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించాల్సిన ప్రజావాణిని రద్దు చేసినట్లు కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ నేడొక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఖమ్మం పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహిస్తున్నందున సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రజలు ఇట్టి విషయాన్ని గమనంలోకి తీసుకోవాలని ఆయన కోరారు.




## నేడు మధిర నియోజకవర్గంలో
## ఉప ముఖ్యమంత్రి భట్టి పర్యటన

**ప్రజాపక్షం/ ఖమ్మం :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క సోమవారం మధిర నియోజక వర్గంలో పర్యటించనున్నారు. ఖమ్మం నుంచి రెండు గంటలకు బయలుదేరి చింతకాని మండలంలోని చింతకాని కొణిజర్ల రోడ్డు వెడల్పు పనులకు శంకుస్థాపన చేయనున్నారు. రూ. 2,500 లక్షల అంచనాతో ఈ రోడ్డు నిర్మాణ పనులు జరగనున్నాయి. చింతకాని నుంచి మధిర మండలం మాటూరు చేరుకుని మాటూరు గ్రామంలో సుమారు రూ. 26 కోట్ల అంచనాతో నిర్మించనున్న 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. మూడున ఎర్రుపాలెం మండలం ములుగుమాడు గ్రామంలో భూ భారతి సర్వే ప్రారంభ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో కలిసి పాల్గొననున్నారు.

## పాలేరులో మంత్రి పొంగులేటి పర్యటన

**ప్రజాపక్షం/ ఖమ్మం :** రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం పాలేరు నియోజక వర్గంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. తిరుమలాయపాలెం మండలంలోని రఘునాథపాలెం గ్రామంలో రఘునాథపాలెం నుండి గుండెపుడి వెళ్లే బిటి రోడ్డుకు శంకుస్థాపన చేయనున్నారు. అదే గ్రామంలో సిసి రోడ్లకు మంత్రి శంకుస్థాపన చేయనున్నారు. రాజారం గ్రామంలో ఓ ప్రైవేటు కార్యక్రమానికి హాజరైన అనంతరం గోల్ తండా నుంచి జింకలగూడెం, మేడిదపల్లి రోడ్డు పనులకు శంకుస్థాపన చేయనున్నారు. దమ్మాయిగూడెం గ్రామంలో వరంగల్, ఖమ్మం హైవే నుంచి దమ్మాయిగూడెం మైత్రివరం రోడ్డు పనులకు శంకుస్థాపన చేయనున్నారు. కొక్కిరేణి గ్రామంలో అదనపు తరగతి గదులకు గోపాలపురం గ్రామంలో బిటి రోడ్డు పనులకు మంత్రి శంకుస్థాపన చేయనున్నారు. రాత్రి 7.30కు చింతపల్లి స్టేజీ నుంచి కొక్కిరేణి గ్రామానికి వెళ్లే బిటి రోడ్డుకు శంకుస్థాపన చేయనున్నారు. రాత్రి ఖమ్మంలోని ఆయన స్వగృహంలో బస చేస్తారు.













## తులసమ్మకు నివాళి



**ప్రజాపక్షం/కారేపల్లి:** వైరా నియోజకవర్గ మాజీ ఆత్మ కమిటీ ఛైర్మన్ ముత్యాల సత్యనారాయణ అత్త వడ్డే తులసమ్మ సంవత్సరిక సందర్భంగా ఆదివారం చిత్రపటానికి మండల నేతలు పాల్గొని ఘనంగా పూలమాల వేసి నివాళుర్పించారు. ఈకార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసిలు బాణోత్ దేవులానాయక్, ఉన్నం వీరేందర్, మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సొసైటీ వైస్ ఛైర్మన్ ధరవత్ మంగీలాల్, సీనియర్ నాయకులు, సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య, నాయకులు అజ్మీర వీరన్న, తాతా వెంకన్న, పాల్గొన్నారు.






# దేశంలో అసమానతలు సృష్టిస్తున్న నరేంద్ర మోడీ



**ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు**

**ప్రజాపక్షం/కల్లూరు:** నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో అసమానతలు పెరుగుతున్నాయనీ ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు అన్నారు. కల్లూరు మండలం కేంద్రంలో ఏఐటీయూసీ మండల సమితి సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ 5 శాతం జనాభా కల్గిన కార్పొరేట్, పెట్టుబడిదారులు, బడా వ్యాపారస్తుల సంపద 70, శాతం పెరుగగా, మరో ప్రక్క పేద, మధ్యతరగతి కార్మికవర్గం నుండి వచ్చిన 50 శాతం మందికి, సంపదలో కేవలం 3 శాతంతో కేంద్రంలో పరిపాలిస్తున్న బిజెపి ప్రభుత్వం అసమానతలను పెంపొందిస్తుందని ఆయన విమర్శించారు. పేదలను, మరింత పేదలుగా, ధనవంతులను మరింత ధనవంతులుగా చేసే కుట్రలో భాగంగానే అసమానతలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. ప్రస్తుత మోడీ పాలనలో పదేళ్లలో పేదరికం 17 శాతానికి పెరిగింది. ప్రఖ్యాత ఆర్థిక సంస్థలు నిర్వహించిన సర్వేలలో అంతర్జాతీయ అధ్యయనాల ప్రకారం 2018లో 70 శాతం కుటుంబాలు కనీస ప్రమాణాల కంటే కడు పేదలుగా జీవిస్తున్నారన్నారు. ప్రభుత్వం కార్మిక కోడ్లను అమలు చేయడంలో తీవ్రంగా, చురుగ్గా వ్యవహరిస్తూ శ్రామిక ప్రజలపై బానిసత్వ పరిస్థితులను పెంపొందించే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. మోడీ విధానాలను కేంద్ర కార్మిక సంఘాలు, సమాఖ్యలు, పని గంటలతోపాటు, కనీస వేతనాలు, సామాజిక భద్రత, పని పరిస్థితులకు సంబంధించిన కార్మికులు అన్ని ప్రాథమిక హక్కులకు తీవ్రమైన సవాలుగా పరిగణిస్తున్నాయన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీనిచ్చారని. నేడు నిరుద్యోగం గత 50 సంవత్సరాల గరిష్ట స్థాయికి చేరిందని, శ్రామికుల నిజ వేతనాలు 20 శాతం తగ్గిపోయాయన్నారు. బిజెపి నరేంద్రమోడీ విధానాల వల్ల కార్పొరేట్ సంస్థల లాభాలు గరిష్టస్థాయికి చేరాయని 2023 లోని 2.14 లక్షల కోట్ల బ్యాంకు రుణాలతో కలుపుకొని పాలకులు ఇప్పటివరకు దాదాపు 17 లక్షల కోట్ల కార్పొరేట్ సంస్థల రుణ మాఫీ చేశారన్నారు. 2019 2022 మధ్యకాలంలో 1 శాతంగా ఉన్న బడా కార్పోరేట్ల వాస్తవ ఆదాయం 30 శాతం వృద్ధి చెందగా, పేదల వాస్తవ ఆదాయం 11 శాతం పడిపోయిందన్నారు. ఇదే సమయంలో ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి తో రైతులకు 3 లక్షల కోట్ల రూపాయల మాత్రమే పంపిణీ చేశారన్నారు. 2024 25 బడ్జెట్లో వ్యవసాయ రంగానికి లక్ష కోట్లు కూడా కేటాయించలేదన్నారు. ధరలను నియంత్రిస్తామని వాగ్దానం చేసిన బిజెపి ప్రభుత్వ హయాంలోనే ధరలు కనీవినీ ఎరుగని రీతిలో 30 నుండి 56 శాతం వరకు పెరిగాయన్నారు. పెట్రోలు ఉత్పత్తులపై కేంద్ర ప్రభుత్వం పన్నుల వాటాను 243 శాతానికి పెంచిందని, ఉద్యోగాలు అందుబాటులో లేనందున స్వయం ఉపాధిలో సరైన వేతనం లేని కార్మిక కుటుంబాలు పెరుగుతున్నాయన్నారు. ప్రభుత్వరంగ సంస్థలు, సహజ వనరులను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల పరం చేస్తున్నదన్నారు. వ్యూహాత్మక అమ్మకాల పేరుతో ప్రభుత్వరంగ సంస్థల్లో 100 శాతం వాటాలు తెగనమ్ముతున్నదనీ, నేషనల్ మానిటైజేషన్ పైప్ (ఎన్ఎంపి) పాలసీ ద్వారా మౌలిక వసతులను లీజు పేరుతో ప్రైవేటీకరిస్తున్నదన్నారు. ఉద్యోగుల కష్టార్జితమైన పిఎఫ్, పెన్షన్ నిధులను ప్రైవేట్ ఇన్సూరెన్స్, మ్యూచువల్ ఫండ్ సంస్థలకు కట్టబెడుతూ సింగరేణిలోని 4 బొగ్గు గనులను వేలం వేయడానికి విశ్వ ప్రయత్నం చేసిందన్నారు. కార్మికులు, మధ్యతరగతి ప్రజల్లో అత్యధికులు పాలసీదార్లుగా వున్న ఎల్ఐసి వాటాలను అమ్మేందుకు తెగబడిందని వారు పేర్కొన్నారు. 2014 స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు రైతులు పండించిన పంటకు ఎంఎస్పి (మినిమం సపోర్ట్ ప్రైస్) చెల్లిస్తామన్న హామీని బిజెపి ప్రభుత్వం నిలబట్టుకోలేదన్నారు. అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర 2 + 50% ఉండేలా చట్టబద్ధత కల్పించాలని, కేరళ తరహా రుణవిమోచన చట్టం తీసుకురావాలని, అన్ని బ్యాంకింగ్ సంస్థల నుండి ఒకేసారి రుణమాఫీ చేయాలని, విద్యుత్ (సవరణ) చట్టం ద్వారా విద్యుత్ రంగ ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలని,3 రైతు చట్టాల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని, కార్మికులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దుచేసి వాటి స్థానంలో పాత 44 చట్టాలనే కొనసాగించాలని వారికి సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు, జిల్లా నాయకులు దామాల దయాకర్ రావు, శాదరాజపల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు .

# జూన్ 3నుండి మధిర మండలంలో రెవెన్యూ సదస్సులు



**ప్రజాపక్షం/ మధిర :** జూన్ 3 నుండి మధిర మండలంలో భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తహశీల్దార్ రాంబాబు తెలిపారు. మధిర తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి కొత్త ఆర్వోఆర్ చట్టం అమలులో భాగంగా ఈనెల 3వ తేదీ నుండి 24వ తేదీ వరకు గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు జరుగుతాయని తెలిపారు. గ్రామాల వారీగా ఉదయం 9గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు ఈ సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. జూన్ 3న జాలిముడి, మల్లారం, రొంపిమళ్ళ, జూన్ 4న ఎండపల్లి, సిరిపురం, జూన్ 5న వంగవీడు, మునగాల, జూన్ 6న ఆత్కూరు, మాటూరు, 9న నాగవరప్పాడు, సిద్దినేనిగూడెం, 10న నక్కలగరుబు, దిడుగుపాడు, 11న మధిర, ఇల్లెందులపాడు, 12న తొండలగోపారం, తొర్లపాడు, 13న అంబారుపేట, నిధానపురం, 16న రాయపట్నం, ఇల్లూరు, 17న చిలుకూరు, ఖమ్మం పాడు, 18న మడుపల్లి దెందుకూరు గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు జరుగుతున్నాయని తెలిపారు. ఈ సదస్సుల్లో రైతులు తమ భూ సమస్యలను దరఖాస్తుల రూపంలో రెవెన్యూ అధికారులకు నేరుగా అందించాలని, సమస్యలను విచారించి వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేసి ఖచ్చితమైన సమాచారాన్ని ప్రభుత్వానికి అందచేయటం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ఇతర భూసమస్యలు కూడా ఈసదస్సులో పరిష్కారం చూపటం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి



**ప్రజాపక్షం/ తల్లాడ :** యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, గంజాయి, డ్రగ్స్, మద్యం వంటి చెడు వ్యసనాల వల్ల ఆరోగ్యం దెబ్బతింటుందని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్.బషీరుద్దీన్ అన్నారు. డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన యువ చైతన్య యాత్ర మూడవ రోజు ఆదివారం కుర్నవల్లి, కేశవాపురం, తల్లాడ, అన్నారుగూడెం, నరసింహారావుపేటలో యాత్ర జరిగింది. ఆయా గ్రామాల్లో సైకిల్‌యాత్రకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తల్లాడలో మదర్ థెరిస్సా విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నారుగూడెంలో దొడ్డ కృష్ణయ్య స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నరసింహారావుపేటలో డివైఎఫ్ఐ జెండాను ఆవిష్కరించారు. డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సత్తెనపల్లి నరేష్ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ పట్టణాలే కాకుండా గ్రామాల్లో కూడా యువత గంజాయి డ్రగ్స్ మాదక ద్రవ్యాలు, ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు బానిసలవుతూ తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువత తమ బంగారు భవిష్యత్‌పై దృష్టి సారించాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. ప్రభుత్వం కూడా యువత సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు శీలం సత్యనారాయణ రెడ్డి, అయినాల రామలింగేశ్వరరావు, తిరుపతిరావు, కళ్యాణ కృష్ణయ్య, కృష్ణయ్య, పులి వెంకటనర్సయ్య పాల్గొని సంఘీభావం తెలుపుగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకర్, రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల రమేష్, శీలం వీరబాబు, జిల్లా ఉపాధ్యక్షులు బొడ్డు మధు, నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య శిబిరానికి విశేష స్పందన



**ప్రజాపక్షం/ బోనకల్ :** మండల కేంద్రం బోనకల్‌లో బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు అమరజీవి తూమ ప్రకాశరావు జ్ఞాపకార్థం ఆదివారం నిర్వహించిన వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరానికి సుమారు 100మందికి బిపి, షుగర్, కంటి పరీక్షలు నిర్వహించగా ట్రస్టు సభ్యులు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్‌కుమార్, డాక్టర్ ప్రశంస చేతుల మీదుగా రూ.100కే మందులను పంపిణీ చేయటం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు మాట్లాడుతూ బిపి, షుగర్ పేషెంట్లకు బత్తినేని ట్రస్టు వైద్య సేవలు ఓ వరమని అన్నారు. ప్రకాశరావు ఆశయాలు కొనసాగించేలా వారి కుటుంబ సభ్యులందరూ బత్తినేని చారిటబుల్ ట్రస్టును స్థాపించి విద్య, వైద్య, సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించటం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు ఏలూరి పూర్ణచంద్రరావు, టిడిపి నాయకులు దుగ్గి భద్రయ్య, క్యాంప్ సహాయకులు ఆకెన పవన్, యంగల గిరి, కిరణ్, గోపి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలకు సిద్ధం కండి

**సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి**



**ప్రజాపక్షం/చింతకాని :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి పిలుపు నిచ్చారు. ఆదివారం చింతకాని మండలం బస్వాపురం గ్రామశాఖ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి , కొండపర్తి గోవిందరావు మాట్లాడుతూ త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ సత్తాచాటాలన్నారు. అనంతరం నూతన శాఖ కార్యదర్శి గా బద్దల నర్సింహారావు, సహాయ కార్యదర్శులు కళ్యాణపు గోవిందరావు, ఆవుల కొండలరావుతో పాటు నూతన కమిటీని ఎన్నుకున్నారు.ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి పావులూరి మల్లిఖార్జునరావు, సహాయ కార్యదర్శి దూసరి గోపాలరావు, జిల్లా సమితి సభ్యులు రాసాల మోహన్‌రావు, మార్గం శ్రీనివాస్ నాయకులు బొడ్డు కొండలరావు, ఆవుల నర్సింహారావు, బద్దల వెంకటి తదితరులు పాల్గొన్నారు.

# సబ్ స్టేషన్ స్థల పరిశీలన



**ప్రజాపక్షం/ మధిర రూరల్ :** మధిర మండలంలోని మాటూరు గ్రామంలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క కృషితో మంజూరైన రూ.26.07 కోట్లతో నూతన 33కెవి సబ్‌స్టేషన్ ఏర్పాటులో భాగంగా స్థలాన్ని ఆదివారం కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మాట్లాడుతూ డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క మధిర మండల అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకుఅన్ని రకాల మౌలిక వసతులను కల్పిస్తున్న భట్టివిక్రమార్కకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, మండల బిసి సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చిరామయ్య, సీనియర్ కాంగ్రెస్ నిడమానూరు, వంశీకృష్ణ, పుట్టా పుల్లారావు, కొంగల ప్రసాద్, కొట్టే విజయలక్ష్మి , కొట్టే వెంకట్రావమ్మ విద్యుత్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# మదన్ లాల్‌కి నివాళులర్పించిన మంత్రి పొంగులేటి




**ప్రజాపక్షం/కారేపల్లి:** తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మండల పరిధిలోని వీర్లపుడిలో వైరా నియోజకవర్గ మాజీ ఎంఎల్ఏ బానోత్ మదన్‌లాల్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మదన్ లాల్ సేవలు మరువలేనివని, గుండెపోటుతో మృతి చెందటం చాలా బాధకరమని, ప్రజల కోసం నిత్యం పరితపించే వారని తెలిపారు. ఆయన ఆత్మ శాంతించాలని భగవంతుల్ని కోరుతున్నానని అన్నారు. నివాళులర్పించిన వారిలో వైరా నియోజకవర్గ నాయకులు, మాజీ మార్క్ ఫెడ్ వైస్ ఛైర్మన్ బొర్రా రాజశేఖర్, తుళ్ళూరు బ్రహ్మయ్య, కారేపల్లి మండల కాంగ్రెస్ నాయకులు ఇమ్మతి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, దేగల ఉపేందర్, ఎండి యాకూబ్, తోగర శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలను మండలానికి కేటాయించాలి : సిపిఐ



**ప్రజాపక్షం/దమ్మపేట:** తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ప్రకటించిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలను నియోజకవర్గంలో దమ్మపేట మండల కేంద్రానికి కేటాయించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తరుపున స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణకు మెమోరాండం ఇచ్చి కోరారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ దమ్మపేట మండలానికి కేటాయించడం వలన ఎంతో మంది విద్యార్థులకు 20 40 కిలోమీటర్ల వరకు ప్రయాణించి ఎంతో శ్రేయ ప్రయాసలతో మండలం దాటి చదువు కోసం బయటకి వెళ్లాల్సిన అవసరం ఉండదని అదే విధంగా అందుబాటులో ప్రభుత్వ డిగ్రీ జూనియర్ కాలేజ్ లేకపోవడంతో పేద మధ్య తరగతి ప్రజలు మండల కేంద్రం దాటి వెళ్ళలేని పరిస్థితుల్లో చదువు మానేసి పనులు చేసుకొని విద్యకు స్వస్తి పలుకుతున్నారని దీనివల్ల చాలామంది విద్యార్థులు చిన్న వయసులోనూ చదువు మానేసి కూలి పనులు చేసుకుంటున్నారని తెలియజేశారు. అందువలన ఇంటిగ్రేటెడ్ స్కూల్ మండలానికి కేటాయించడం వల్ల ఎంతోమంది మధ్య తరగతి, పేద ప్రజలు చదువుకుంటారని తెలియజేశారు.

## పామాయిల్ కూలీలకు మంత్రి తుమ్మల తీపి కబురు



**ప్రజాపక్షం/దమ్మపేట:** పామాయిల్ కూలీల కు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీపి కబురు తెలియజేశారు. దమ్మపేట మండలానికి చెందిన కొంతమంది పామాయిల్ కూలీలు ఆదివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మలను తన సొంత నివాసం గండుగుల పల్లిలో కలవడం జరిగింది. పామాయిల్ కూలీలు పామాయిల్ గెలలు కోసేందుకు అవసరమైన ఫైబర్ హార్వెస్టర్ గెడలు కోసం మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల సానుకూలంగా స్పందిస్తూ హార్టికల్చర్ శాఖ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి 50 శాతం రాయితీపై ఫైబర్ హార్వెస్టర్ గడలు అందిస్తామని హామీ ఇచ్చారు. దీంతో పామాయిల్ కూలీలు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పామాయిల్ కూలీలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మణుగూరు ఏరియా ఉత్తమ ఉద్యోగులు వీరే




**ప్రజాపక్షం/మణుగూరు:** మణుగూరు ఏరియాలో విధులు నిర్వరిస్తూ పనిలో ఎంతో నిబద్దతతో వృత్తి నైపుణ్యత చూపుతూ అంకితభావంతో పనిచేస్తున్న మణుగూరు ఏరియా ఉద్యోగులలో అత్యుత్తమ ఉద్యోగిగా కె. సురేష్‌కుమార్, మేనేజర్, పికేఓసి, ఉత్తమ ఉద్యోగిగా మోసేస్ డ్యాంజెల్, ఓవర్ మెన్, ఎంఎన్‌జిఓసిలను అధికారులు ఎంపిక చేశారు. నేడు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాల సందర్భంగా ప్రధమ ఉత్తమ ఉద్యోగిగా ఎంపికైన సురేష్ కుమార్‌కు కార్పోరేట్ కొత్తగూడెంలో సెంట్రల్ ఫంక్షన్‌లోనూ, ద్వితీయ ఉత్తమ ఉద్యోగిగా ఎంపికైన మోసేస్ డ్యాంజెల్‌ను మణుగూరు ఏరియా భద్రాద్రి స్టేడియం వేడుకల్లో ఏరియా మేనేజర్ చేతుల మీదుగా సన్మానించనున్నట్లు తెలిపారు.

## మంత్రి పొంగులేటి పర్యటనను విజయవంతం చేయండి



**ప్రజాపక్షం/ తిరుమలాయపాలెం :** తిరుమలాయపాలెం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసేందుకు పాలేరు శాసనసభ్యులు, రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి నేడు మండలంలో పర్యటించనున్నారని వ్యక్తిగత సహాయకులు తంబూరు దయాకర్‌రెడ్డి తెలిపారు. తిరుమలాయపాలెం మండలంలోని దమ్మాయిగూడెం, గోల్‌తండా,రఘునాధపాలెం, గోపాలపురం, రాజారం, కొక్కిరేణి గ్రామాల్లో బిటి, సిసి రోడ్లకు మంత్రి పొంగులేటి శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు. మంత్రి పర్యటనను మండల అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## వైరా రింగు రోడ్డు వద్ద మిషన్ భగీరథ పైప్ లీకులు..!

### కలుషితమవుతున్న తాగునీరు




**ప్రజాపక్షం/వైరా:** వైరా రింగు రోడ్డు వద్ద మిషన్ భగీరథ పైప్ గత కొన్ని రోజులుగా లీక్ అవుతున్న నీరు కలుషితం అవుతున్న పట్టించుకోకపోతే ప్రజలకు ఆరోగ్య సమస్యలు ఏర్పడవా, వైరా రింగు రోడ్డు వద్ద గత కొన్ని రోజులుగా భగీరథ పైప్‌లు లీక్ కావడంతో నీరు భారీగా పోతూ ఉంది. రింగు రోడ్డు వద్ద మధిర రోడ్డుకు వైఎస్ఆర్ విగ్రహం వద్ద, బిఆర్ఎస్ దిమ్మె సమీపంలో రెండు ప్రక్కల భగీరథ పైప్‌లు లీక్ కావడంతో నీరు వృధాగా పోతున్నాయి. ఇలా తరసుగా లీక్ కావడంతో త్రాగునీరు కలుషితం అవుతూ ఉంది. నిత్యం ఈ రోడ్డుపై మిషన్ భగీరథ అధికారులు సిబ్బంది తిరుగుతూ ఉంటారు. వారికి లీక్ అవుతున్న మషన్ భగీరథ పైపులు లీక్ అవడంతో నీరు కలుషితమవుతుంది. ఇలా త్రాగునీరు కలుషితం అయితే ప్రజలకు ఆరోగ్య సమస్యలు తలెత్తవా, వేలాది మంది ప్రజలు పలు గ్రామాల్లో మిషన్ భగీరథ త్రాగునీరు తాగుతున్నారు. మిషన్ భగీరథ పైప్‌లు తరచుగా త్రాగునీరు లీకులు అవుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. గతంలో ఎక్కడైనా సమస్య వచ్చింది అంటే వెంటనే క్లియర్ చేసే మిషన్ భగీరథ అధికారులు ఎందుకు ఇప్పుడు సమస్యల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారు. ప్రజలకు మీరిచ్చే సంకేతం ఏమిటి, కలుషిత నీరు తాగి అనారోగ్యాలు పాలు అవండి అనే సంకేతం ఇస్తున్నారా, మరి ఎందుకు మీరు కళ్లకు కట్టించినట్లు కనిపిస్తన్న భగీరథ లీక్‌ల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు జోక్యం చేసుకొని వైరా రింగు రోడ్డు వద్ద రెండు ప్రక్కల లీక్‌అవుతున్న మిషన్ భగీరథ త్రాగునీటి పనులకు మరమ్మత్తులు చేపట్టి త్రాగునీరు కలుషితం కాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## వెంకట్రామిరెడ్డి సేవలు అభినందనీయం : ఎమ్మెల్యే




**ప్రజాపక్షం/వైరా:** వైరాలో తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ అసిస్టెంట్ ఇంజనీర్స్ అండ్ వర్క్ ఇన్స్‌పెక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్ బొగ్గుల వెంకట్రామిరెడ్డి ఉద్యోగ విరమణ సందర్భంగా యూనియన్ ఆధ్వర్యంలో ఆత్మీయ అభినందన సభ ఘనంగానిర్వహించారు. అభినందన కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు గృహ నిర్మాణ సంస్థ యూనియన్ రాష్ట్ర నాయకులు, ఉద్యోగులు రాష్ట్ర మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ దయాకర్‌రెడ్డి పాల్గొని పదవివిరమణ పొందిన బొగ్గుల వెంకట్రామిరెడ్డి, పద్మావతి దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్, రాష్ట్ర యూనియన్ నాయకులు మాట్లాడుతూ గృహ నిర్మాణ సంస్థలో బొగ్గుల వెంకట్రామిరెడ్డి వర్క్‌ఇన్స్‌పెక్టర్ అసిస్టెంట్ ఇంజనీర్‌గా 41 సంవత్సరాల పాటు ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి గృహ నిర్మాణ శాఖ యూనియన్‌కు పేదలకు సేవలు అందించడం అభినందనీయమని అన్నారు. దాంతోపాటు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సంఘం అభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గువ్వా రవీందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, పొంగులేటి క్యాంపు ఇంచార్జ్ దయాకర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అయిలూరి వెంకటేశ్వరరెడ్డి, పంచాయతీరాజ్‌శాఖ ఎస్సీ వెంకట్‌రెడ్డి, ఎస్‌ఈ కంది రవీందర్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్‌సి శేఖర్ రెడ్డి, యూనియన్ నాయకులు కె.వెంకన్న, లింగయ్యగౌడ్, భాస్కర్‌రెడ్డి, ఏపియూనియన్ నాయకులు లక్ష్మీనారాయణ, కుమార్, రోశయ్య,పోతురాజు,శ్రీనుచౌదరి, అలీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొర్రా రాజశేఖర్, కట్ల రంగారావు, శీలం వెంకటనర్సిరెడ్డి, లయన్స్‌క్లబ్ ప్రతినిధులు డాక్టర్ మురళీకృష్ణ, లగడపాటి ప్రభాకర్, కట్టా కృష్ణార్జున్ రావు, గృహ నిర్మాణ సంస్థ యూనియన్ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఇంటి ముట్టడి



**ప్రజాపక్షం/దమ్మపేట:** మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఇంటి ముట్టడికి సిపిఐ పార్టీ పిలుపునివ్వడంతో ఆదివారం ఉదయం సుమారు వందమంది సిపిఐ పార్టీ సభ్యులు ముట్టడించి ఎమ్మెల్యేకు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సుంకిపాక ధర్మ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా మండల కేంద్రానికి సమీపంలోని మల్లారం గ్రామ శివారులో సుమారు 120 కుటుంబాలు నివాసం ఉంటున్నాయని, గత ప్రభుత్వం వారికి అన్ని విధాల ఆదుకొని డబుల్ బెడ్రూమ్ ఇల్లు, కరెంటు కల్పిస్తామని కాలం వెళ్ళబుచ్చిందని, తర్వాత జరిగిన రాజకీయ పరిణామాల రీత్య ప్రస్తుతం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఎమ్మెల్యేగా గెలవడంతో తమ సమస్యలకు పరిష్కారం జరుగుతుందని అక్కడ నివాసం ఉంటున్న ప్రజలు ఆనందించారని, కానీ ఎన్ని రోజులైనా పరిష్కారం లభించకపోవడంతో నివాసం ఉంటున్న కుటుంబాలు విష సర్పాల మధ్య, తాగునీరు లేక, సరైన రవాణా మార్గం లేక, కరెంటు లేక చీకటి లో మగ్గి పోవటంతో ఓపిక నశించి న ప్రజలు ఆదివారం ఉదయం ఎమ్మెల్యే తో తమ సమస్యలను వివరించడం జరిగిందన్నారు. సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ వెంటనే రెండు మూడు రోజుల్లో రెవెన్యూ అధికారులను విచారణ నిమిత్తం నివాసం ఉంటున్న ప్రదేశానికి పంపిస్తానని, అనంతరం విద్యుత్, రవాణా సౌకర్యం, తాగునీరు అందేటట్లు చూస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శిలు బత్తుల సాయి, యార్లగడ్డ మణికంఠ, దొంగ లక్ష్మీనారాయణ, షేక్ జాన్ బి, నక్క నాగమణి, వీరస్వామి, వెంకన్న, రాము, బుల్లెమ్మ, కృష్ణవేణి, సోములు , గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పథంలో అన్నపురెడ్డిపల్లి..!

### -ఎంపీడీవో మహాలక్ష్మీ







**ప్రజాపక్షం/అన్నపురెడ్డిపల్లి:** అన్నపురెడ్డిపల్లి మండలంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని మండల అభివృద్ధి అధికారి మహాలక్ష్మీ తెలిపారు. స్వయంగా ఆమె అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈసందర్భంగా అభివృద్ధి పనులపై ప్రజాపక్షంతో మాట్లాడుతూ ఈ విధంగా స్పందించారు. మండలంలో ఇందిరమ్మ ఇండ్లుకు రెండవ విడతలో భాగంగా 268 మంది లబ్దిదారులకు ప్రొసీడింగ్స్ ఇవ్వడం జరిగిందని, రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా వచ్చిన దరఖాస్తులపై పరిశీలించగా అన్ని సామాజిక వర్గాల వారీగా వివిధ రకాల యూనిట్లకు 358 మంది దరఖాస్తు చేసుకున్నారని, వాటి వివరాలను ఉన్నతాధికారులకు పంపించడం జరిగిందని తెలిపారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వారా ప్రతి రోజు మండలంలో 2400 మంది కూలీలకు ఉపాధి పనులను నిర్వహించడం జరుగుతుందని, వారికి గడిచిన 15 రోజులుగా వేజ్ బిల్లులు 95లక్షల రూపాయలను చేయడం జరిగిందన్నారు. అదే విధంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో ఉన్నటువంటి విద్యాసంస్థలలో అంగన్వాడీ సెంటర్లలో పంచాయితీ కార్యాలయాలలో ఇంకుడు గుంతల నిర్మాణాలను చేపట్టడం జరిగిందని, వీటిలో కొన్ని స్వయంగా ఏర్పాటు చేసినప్పటికీ మరికొన్ని ఈజీఎస్ ద్వారా నిధులను కేటాయించామని తెలిపారు. మరీ ముఖ్యంగా మండల కేంద్రంలో ఉన్నటువంటి బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్ మంజూరు అయిందని, దీని అంచనా విలువ 3లక్షల రూపాయలు, దీనిలో లక్ష రూపాయలు దేవాదాయ శాఖ నుండి 2లక్షల రూపాయలు ఎస్‌బిఎం నుండి అందించడం జరుగుతుందన్నారు. త్వరలో ఈ నిర్మాణాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. మండలంలో ఉన్నటువంటి పలు సమస్యలపై ప్రశ్నించగా ఆమె సానుకూలంగా స్పందించారు. త్వరలోనే అన్నింటిపై దృష్టి పెట్టి పరిష్కార మార్గం చూపే విధంగా చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వం చేపట్టిన పథకాలపై ప్రజలు ఎటువంటి అపోహలకు పోవద్దని అధికారులతో సమన్వయం కలిగి ఉండాలని అన్ని విధాలుగా మండల అభివృద్ధికై పని చేస్తామని తెలిపారు.

## మావోల కుట్రను భగ్నం చేసిన పోలీసులు

### - పది ఐఇడీలు నిర్వీర్యం



**ప్రజాపక్షం/భద్రాచలం :** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని నారాయణ్‌పూర్ జిల్లాలో పోలీసులే లక్ష్యం మావోయిస్టులు అమర్చిన పది ఐఇడీలను పోలీసులు చాకచక్యంగా నిర్వీర్యం చేశారు. కోహ్కామెట పోలీస్ స్టేషన్ పరిధిలోని క్యాంపు కూతల్ గ్రామం ఖోద్వర్ గురర్ఖా అటవీ ప్రాంతంలో ఆదివారం ఈ ఘటన చోటు చేసుకుంది. అటుగావస్తున్న బలగాలకు ఐఇడీలు తారసపడటంతో 5.5 కిలోల కంటే ఎక్కువ బరువుకున్న వాటిని ముందుగా స్వాదీనం చేసుకుని చాకచక్యంగా నిర్వీర్యం చేశారు. దీంతో పెద్ద ప్రమాదమే తప్పినట్లు అయింది. పోలీసులు కూంబింగ్‌కు వచ్చే మార్గంలో ఐఇడిలు అమర్చి బలగాలపై దాడులకు పూనుకోవడం ఇక్కడి అడవుల్లో పరిపాటి, అయితే ఈ మధ్య కాలంలో గాడితప్పుతున్న మావోల ఆలోచనలతో ఐఇడీల భారిన గ్రామస్తులు పడి గాయాలపాలవుతున్నారు. గత మూడు రోజుల క్రితం అదే సంఘటన చోటు చేసుకుంది. మరో ప్రక్క అడవి జంతువులు, పశువులు సైతం వీటి భారినపడుతున్నాయి. 2025 సం. లో పోలీసులు ఇప్పటి వరకు సుమారు 30కి పైగా ఐఇడీలను నిర్వీర్యం చేశారు. కర్రెగుట్టల్లో సైతం ఐఇడీ పేలి ఆ జవాన్‌కు తీవ్రగాయాలైన సంగతి విధితమే. ఐఇడీల సమాచారం తెలిస్తే తమకు తెలియజేయాలని, ఆ సమాచారం ఇచ్చిన వారికి రూ.5వేల నజరాన ఇవ్వనున్నట్లు ఆ రాష్ట్ర పోలీస్ ఉన్నతాధికారులు ఆదివారం ప్రకటించారు.

## దిమ్మను బూచిగా చూపి రాజకీయం చేయడం సరికాదు

### -అభివృద్ధిని చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారాలు
### -కాంగ్రెస్ జిల్లా నాయకులు కొడాలి గోవిందరావు

**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** ఓ పార్టీ దిమ్మ ను బూచి గా చూపి రాజకీయం చేయటం సరికాదని కాంగ్రెస్ జిల్లా నాయకులు కొడాలి గోవిందరావు అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్తకొత్తూరు లో ఓ పార్టీ దిమ్మ విషయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కు ముడిపెట్టటం పద్ధతి కాదని అన్నారు. మంత్రి దృష్టి అంతా అభివృద్ధి పై ఉందని అన్నారు. వివాదాలను పక్కన పెట్టి కుల మతాలకు అతీతంగా, స్వపక్షం, విపక్షం అనే తేడా లేకుండా అన్ని వర్గాల వారికి అభివృద్ధి ఫలాలు అందిస్తున్నారని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ శక్తి పథకాల మంజూరు లో అగ్రగామిగా ఉండాలనే తపనతో ముందుకు దూసుకెళ్తున్నారని అన్నారు. మంత్రి ఆదేశాల మేరకు క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్ అభివృద్ధి ని పరుగులు పెట్టించేందుకు ప్రత్యేక కార్యచరణ తో ముందుకు సాగుతున్నారని అన్నారు. అభివృది ని చూపించకుండా కడుపు మంటతోఇష్టం వచ్చినట్లుగా మంత్రికి అంటగడుతున్నారని మరోమారు ఇలా జరిగితే సహించేది లేదని హెచ్చరించారు. అసత్యాలు ప్రచారం చేస్తూ, పాలేరు లో గోడవలు సృష్టించేందుకు కొంత మంది పని కట్టుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన తీవ్రంగా ఖండించారు.

## ఓణీల అలంకరణ వేడుకల్లో సాబీర్ పాషా



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** స్థానిక ఎల్లంకి గార్డెన్‌లో సిపిఐ సీనియర్ నాయకులు బేతాళపాడు గ్రామ శాఖ కార్యదర్శి చల్లమల్ల నరసింహారావు, ధనలక్ష్మి దంపతుల కుమార్తె గాయత్రీకి ఓణీల అలంకరణ వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్‌లు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్‌కే నాగుల్ మీరా, సిపిఐ నాయకులు వల్లమల్ల సామేలు, పాలేపు ప్రభాకర్, వెంకటేశ్వర్లు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## సిఐ చేతుల మీదుగా ఆర్థికసాయం



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** మండల పరిధిలోని కందుకూరు గ్రామానికి చెందిన కోటమర్తి అద్విత్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరగా, సర్జరీ కోసం దాతల సాయం కోరగా స్పందించిన యువ సేవాసమితి ఇంచార్జ్ ఖమ్మంపాటి రామకృష్ణ దాతల సహకారంతో సేకరించిన రూ. 28 వేలను ఆదివారం వారి కుటుంబ సభ్యులకు సత్తుపల్లి పట్టణ సీఐ కిరణ్ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం సీఐ కిరణ్ మాట్లాడుతూ యువసేవ సమితి యువకులు చేస్తున్న కార్యక్రమాలు అభినందించదగినవని, వారిని స్ఫూర్తిగా తీసుకుని యువకులు సేవా కార్యక్రమాలలో ముందుండాలన్నారు. ప్రతి ఒక్కరూ సమాజ సేవలో ఉంటూ, తోటి వారికి సహాయం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువసేవ సమితి వ్యవస్థాపకులు జొన్నగట్ల రాజు, యువసేన సమితి సత్తుపల్లి ఇంచార్జ్ తన్నీరు మురళి, యువసేవ సమితి కల్లూరుగూడెం ఇంచార్జ్ ఖమ్మంపాటి రామకృష్ణ, కళ్యాణ్ ఖమ్మంపాటి కాంతా రావు, యువసేవ సమితి డైరెక్టర్ ఇంచార్జీలు తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్ల మురహరికి నివాళి



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** మండల పరిధిలోని సదాశివునిపాలెం గ్రామానికి చెందిన ఆళ్ళ మురహరిరావు గత కొన్ని రోజుల క్రితం మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం ఆళ్ళ మురహరి రావు నివాసానికి చేరుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళ్ళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మంత్రి తుమ్మల వెంట కాంగ్రెస్ నాయకులు చల్లగుళ్ళ నర్సింహరావు, వినుకొండ కృష్ణ, వేంపాటి లక్ష్మి నారాయణ, గ్రామ మాజీ సర్పంచ్ , తుమ్మల అభిమానులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ప్రజాపక్షం/ తిరుమలాయపాలెం :** మండలంలోని సుబ్లేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 19552000 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులంతా 25సంవత్సరాల తర్వాత ఒక్క చోట చేరి ఒకరినొకరు ఆత్మీయంగా పలుకరించుకుంటూ అలింగనం చేసుకుని యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. చదువు చెప్పిన గురువులు, బాల్య స్మృతులను, పాఠశాలలో గడిపిన జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి సహపంక్తి భోజనాలు చేసి ఉల్లాసంగా గడిపారు. అదేవిధంగా వివిధ కారణాలతో మృతి చెందిన తోటి స్నేహితులు పిట్టల శంకర్, విజయ్‌లను స్మరించుకుంటూ శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ప్రసాదరావు, లక్ష్మి కుమారి, భాగ్యరేఖ,, గంధసిరి వీరన్న, నూర్జహన్, మాగి వెంకన్న, యుగంధర్, కాంతయ్య,, సతీష్,ఉపేందర్, మూడ్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## అంకమ్మ తల్లి జాతర సమన్వయంతో చేసుకోవాలి



**ప్రజాపక్షం/సుజాతనగర్:** అంకమ్మ తల్లి జాతర ఎలాంటి వివాదాలు లేకుండా అందరూ సమన్వయంతో చేసుకోవాలని కొత్తగూడెం డి.ఎస్.పి అబ్దుల్ రెహమాన్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో అంకమ్మ తల్లి రాఘవపురం కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ప్రజాశాంతికి భంగం కలిగించకుండా రాజకీయాలకు అతీతంగా పండగ వాతావరణంలా జాతర నిర్వహించుకోవాలని సూచించారు. గ్రామస్తులంతా సంతోషంగా సరదాగా జరుపుకోవాలని తెలిపారు. చట్టం ముందు అందరూ సమానులేనని, ఏదైనా వివాదాలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, లేదా 100 కి డయల్ చేయాలని తెలిపారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా, వివాదాలు సృష్టించినా, అలాంటి వారిపై చట్టపరమైన కట్టిన చర్యలు తీసుకుంటామని అన్నారు. జాతర బందోబస్తులో పోలీస్‌లకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సిఐ రాయల వెంకటేశ్వర్లు, ఏ ఎస్సై రాఘవులు, వెంకటరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ బండి వెంకట్, పోలీస్ సిబ్బంది, అంకమ్మ తల్లి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రత్యేక తెలంగాణ యాదిలో...

**మలిదశ తెలంగాణ పోరాటాం ఉవ్వేత్తున లెగిచిన తరుణం.రాష్ట్ర విభజన చకాచకా జరిగిపోతున్న ఘడియలు. కానీ భద్రాచలం పై అలుముకున్న నీలినీడలు, భద్రాచలం పూర్వం తూర్పుగోదావరిలో ఉండేదని, ఇప్పుడు అటే అంటూ పెద్ద ఎత్తున ప్రచారం. ఆ నాటి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ పఠంలో భద్రాచలాన్ని చేర్చలేదు. కంచర్ల గోపన్న (భక్తరామదాసు) గోల్గొండ నవాబు సొమ్ములతో నిర్మించారని, భద్రాద్రి రాముడు తెలంగాణ దేవుడూ అంటూ జర్నలిస్టులు ప్రాణాలకు సైతం తెగించి 72 గం. బంద్‌కు పిలుపునిచ్చి అమరణ నిరాహార దీక్షలకు పూనుకుంది. దీంతో అందరి చూపు భద్రాచలం వైపుకు మళ్లింది. ఢిల్లీ గోడలను సైతం భద్రాద్రి సెగ తాకడంతో చరిత్రక ఆధారాల కారణంగా ఎట్టకేలకు భద్రాచలాన్ని తెలంగాణ రాష్ట్ర పటంలో కలిపారు.**

**- ప్రాణాలకు తెగించిన జర్నలిస్టులు**
**- 72 గం.బంద్‌తో తెలగాణలోకి భద్రాచలం**
**- అమరణ నిరాహారదీక్షలు, ప్రముఖుల పరామర్శ**
**- కుంటుపట్ట భద్రాద్రి అభివృద్ధి**
**- ఆ ఐదు పంచాయితీలు కలిపితేనే అభివృద్ధి**
**- మరో ఉద్యమం వైపు**


(ఫైల్)


(ఫైల్)

**ప్రజాపక్షం/భద్రాచలం :** తెలంగాణ మలిదశ ఉద్యమం ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షతో బలంగా సాగుతున్న రోజుల్లో నేలరాలుతున్న యువకిషోరాల బలిదానాల సాక్షిగా సోనియాగాంధీ నేతృత్వంలోని యూపిఏ2 ప్రభుత్వం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించారు. శ్రీ కృష్ణ కమిటీ అభిప్రాయ సేకరణ సమయంలో కూడా ఈ ప్రాంతం ఆంధ్రాలో ఉంచాలని, తెలంగాణకు చెందాలని ఇక్కడి ప్రజలు భిన్న వాదనలు వినిపించారు. గోల్కొండ నవాబు తానీషా కాలంలో హైదరాబాద్ కేంద్రంగా పాల్వంచ పరగణాలో భద్రాచలం ఉందని, ఆ నాటి ప్రభుత్వ సొమ్ముతో పాల్వంచ పరగణ తహశిల్దార్ అయిన కంచర్ల గోపన్న (భక్త రామదాసు) భద్రాచలంలో రామాలయం కట్టించారని, ఇది ముమ్మాటికీ తెలంగాణాకే చెందాలని జర్నలిస్టులు పట్టుపట్టారు. ఇక్కడి పెద్దల సూచనలు, సలహాలు మేరకు జర్నలిస్టు జేఏసి ఏర్పాటు చేసి భద్రాద్రి రాముడు తెలంగాణ దేవుడు అనే నినాదంతో ఉధ్యమాన్ని ఉరకలు పెట్టించారు.

### ఆమరణ దీక్షలు...

భద్రాచలాన్ని తెలంగాణలో కలపాలని డిమాండ్ చేస్తూ జర్నలిస్టు జేఏసి ఆధ్వర్యంలో ఆమరణ దీక్షలుచేపట్టారు. మరోప్రక్క 72 గం.పాటు బంద్ జరిగింది. ఈ బంద్‌తో వ్యాపార సముదాయాలు, హోటళ్లు, సినిమాహాల్లు మూతపడటంతో పాటు వాహనాల రాకపోకలు కూడా నిలిచిపోయాయి. ఒకనొక దశలో బంద్ తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. దీంతో అందరి దృష్టి భద్రాచలం వైపుకు మళ్లింది. అప్పటి యుపిఏ2 ప్రభుత్వం ఇంటిలిజెన్సి నిఘాను సైతం పెట్టి ఇక్కడి పరిస్థితులు, ప్రజల మనోభావాలను తెప్పించుకుంది. మూడు రోజలు పాటు నిద్రాహారాలు మాని భద్రాచలాన్ని తెలంగాణలో కలిపేంత వరకు నిరాహార దీక్షలు మానుకునేది లేదని, అవసరమైతే ప్రాణ త్యాగాలకైనా సిద్దమంటూ జర్నలిస్టుల జేఏసి పట్టుపట్టింది. క్రమంగా దీక్షలో కూర్చున్న వారి ఆరోగ్యాలు క్షీణించడం మొదలయ్యాయి. వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు ఆరోగ్యలపట్ల ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో పరిస్థితులు తీవ్ర చర్చకు దారతీశాయి. రాష్ట్ర నలు మూలల నుండి పలువురు రాజకీయ నాయకులు జర్నలిస్టుల నిరాహార దీక్షా శిబిరం వద్దకు చేరుకుని పరామర్శలు మొదలు పెట్టారు. నేషనల్ మీడియాతో పాటు రాష్ట్ర మీడియా సైతం ఈ ఉధ్యమాన్ని పతాకస్థాయికి తీసుకుకెళ్లాయి. యూపిఏ 2 ప్రభుత్వం చర్చించుకుని భద్రాచలాన్ని కూడా తెలంగాణలో చేర్చక తప్పలేదు. ఆ నాడు జర్నలిస్టుల శిబిరాన్ని పరామర్శించిన వారిలో ప్రస్తుత కొత్తగూడెం ఎంఎల్ఏ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, నామా నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీ నారాయణ, తాటి వెంకటేశ్వర్లు, రావులపల్లి రాంప్రసాద్, పలువురు జిల్లా నాయకులు, పలు పార్టీల పెద్దలు తదితరులున్నారు.

### ప్రకటనతో విరమణ...

తెలంగాణలో భద్రాచలాన్ని కలిపామంటూ ప్రకటన రావడంతో నాయకులు నిమ్మరం ఇచ్చి దీక్షలు విరమింపజేశారు. తెలంగాణలో తాము ఉండాలంటూ జర్నలిస్టులు చేసిన పోరాటం సత్ఫలితం ఇవ్వడంతో దేశ వ్యాప్తంగా జర్నలిస్టుల జేఏసి ప్రశంసలు అందుకుంది. పురిటిగడ్డపై ఉన్న మక్కువ వారిని ప్రాణత్యాగానికైనా సిద్ధం చేసిందని పలువురు ఆకాశానికి ఎత్తారు. జూన్ 2వ తేదిన నూతన తెలంగాణ రాష్ట్ర పఠంలో భద్రాచలం ఉండటంతో భద్రాద్రి రామునికి దండాలు పెట్టుకున్నారు. తమ విన్నపాని మన్నించిన యుపిఏ2 ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెప్పుకున్నారు. సరిగ్గా ఆ సంబురానికి నేటికి పదేళ్లు పూర్తి చేసుకుంది.

### కుంటుపడ్డ అభివృద్ధి ...

ఆకాంక్షలు రాష్ట్ర ఆవిర్భవించినప్పటికీ భద్రాచలం అభివృద్ధి మాత్రం నత్తనడక చందంగానే ఉంది. ఢిల్లో ఉండి విభజించిన పెద్దలు ఇష్టాను సారంగా చేయడంతో ఇప్పుడు భద్రాద్రి అభివృద్ధికి ఆటంకాలు ఎదురవుతున్నాయి. ముంపు పేరుతో కుక్కునూరు, వేలేరుపాడు,చింతూరు, విఆర్‌పురం, కూనవరం, బూర్గంపాడు మండలం కొద్దిభాగం, భద్రాచలం మండలంలోని భద్రాచలం పట్టణం మినహా మిగతా ప్రాంతాన్ని మొత్తం ఆంధ్రాలో విలీనం చేశారు. దీంతో భద్రాచలానికి గుండెకాయ లాంటి ఐదు గ్రామపంచాయితీలైన ఎటపాక, పిచుకలపాడు, కన్నాయిగూడెం, పురుషోత్త పట్నం, నెల్లిపాకలు ఏపిలో ఉన్నాయి.భద్రాచలం నుండి 4 కి.మీ ప్రయాణం చేసిన తర్వాత అదే రోడ్డులో ఏపి వస్తుంది. ఆ రోడ్డులోనే 5 కి.మీ ప్రయాణం చేస్తే మళ్లీ తెలంగాణలోకి అడుగుపెడతాం. దీంతో విభజనలో అశాస్త్రీయత చోటు చేసుకోవడంతో భద్రాచలం అభివృద్ధికి ఆటంకం ఏర్పడింది. గతపదేళ్లలో తెలంగాణ రాష్ట్రంతా అభివృద్ధికి నోచుకున్నప్పటికీ భద్రాచలం మాత్రం అందుకుభిన్నంగా ఉంది. అభివృద్ధి చేసుకునేందుకు కనీసం జాగ లేకపోవడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా మారింది.

### ఐదు పంచాయితీలు...

పదేళ్లపాటు ఎటపాక, పిచుకలపాడు, కన్నాయిగూడెం, పురుషోత్త పట్నం, నెల్లిపాక పంచాయితీలు ఏపిలో విలీనం కావడంతో భద్రాచలం అభివృద్ధికి తీవ్ర ఆటంకం ఏర్పడింది. అభివృద్ధి చేసుకునేందుకు జానేడు జాగలేక పోవడంతో నూతన భవన సముదాయాలు నిర్మించుకోలేక పోయాం, ఒకనొక దశలో చెత్తవేసుకునేందుకు కూడా డంపింగ్ యార్డు లేదు. 920 ఎకరాల రాముని భూమి ఏపిలో విలీనమైన పురుషోత్త పట్నం పంచాయితీలో ఉంది. దీనిని గమనించిన సిపిఐ ఐదుపంచాయితీలో తెలంగాణలో కలపాలంటూ పాదయాత్ర చేసి 20 రోజుల పాటు పెద్ద ఎత్తున ఉధ్యమాన్ని చేయడంతో కొంత కదలిక వచ్చింది. మొన్న జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఇక్కడి ప్రజలు ఐదు పంచాయితీల వివాదాన్ని తెరమీదికి తెచ్చారు. మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఈ ఐదు పంచాయితీలను తెలంగాణాలోనికి వచ్చేలా చేస్తామని కాంగ్రెస్, బిజేపి నాయకులు హామీలు ఇచ్చారు. ఇప్పటికైనా చారిత్మక పోరాటం ఫలితంగా తెలంగాణలో కలిసిన భద్రాచలం అభివృద్ధి జరగాలాంటే ఆ ఐదు పంచాయితీలే కీలకం కాబట్టి వాటిని కలిపేందుకు కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడాలని ఈ ప్రాంత వాసులు కోరుతున్నారు.

### మరో ఉద్యమం వైపు...

అశాస్త్రీయ విడదీత కారణంగా భద్రాచలం అభివృద్ధి కుటుంపడటంతో ఇక్కడిపరిస్థితి రోజురోజుకీ దిగజారుతున్నాయి. వ్యాపారాలు సున్నగిల్లుతున్నాయి. రామాలయానికి వచ్చే భక్తుల తాగిడి ఉంటేనే వ్యాపారాలు సాగుతున్నాయి. గతంలోఇటు వచ్చే వారంతా కొనుగోళ్లకా ఏపి వైపు వెళుతున్నారు. భద్రాచలాన్ని తెలంగాణలో కలపేందుకు మరో ఉద్యమం చేయాలని పలువురు యోచిస్తున్నారు. కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం దీనిపై దృష్టి సారించాలని, ప్రజల మనోభావాలను గౌరవించి భద్రాచలాన్ని ఆనుకుని ఉన్న ఏపిలోని ఐదు పంచాయితీలను తిరిగి తెలంగాణకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. తద్వారా అన్ని ప్రాంతాల్లా భద్రాచలం కూడా అభివృద్ధికి నోచుకుంటుందని, వ్యాపారాలు పెరిగి ఆదాయవనరులు సమకూరుతాయని అంటున్నారు.

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవానికి ముస్తాబైన కలెక్టరేట్



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవానికి జిల్లా కలెక్టరేట్ (ఐడిఓసి)ముస్తాబైంది. కార్యాలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. జాతీయభావం ఉట్టి పడేలా త్రివర్ణ కాంతులు ఎదజిమ్ముతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా నేడు సంబురాలు జరుపుకుంటున్న తరుణంలో అనేక ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల ముందు ప్రత్యేక రాష్ట్ర అవతరణం సందర్భంగా జాతీయ జెండాలు ఎగురవేసేందుకు సిద్ధమవుతున్నారు. దశాబ్దాల పోరాటాల కల నెరవేరి నేటికి పదేళ్లు పూర్తవుతున్న వేళ తెలంగాణ ప్రజల జీవితాల్లో మరిన్ని వెలుగులు నిండాలని కవులు, కళాకారులు, ప్రజాస్వామ్యవాదులు, సంఘ సంస్కర్తలు, మలిదశ ఉద్యమకారులు కోరుకుంటున్నారు.

## నవోదయ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** నవోదయ ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని బ్రిలియంట్ నవోదయ కోచింగ్ డైరెక్టర్ డాక్టర్ బిఎన్ఆర్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ సారపాక బ్రిలియంట్ నవోదయ కోచింగ్ సెంటర్ నందు 202627 విద్యా సంవత్సరంకు గాను ఆరవ తరగతి నవోదయ ప్రవేశాలకై జరిగే నవోదయ పరీక్ష కోసం 29జూలై2025 తేదీ వరకు ఆన్లైన్‌లో దరఖాస్తులను చేసుకోవచ్చు అని, పరీక్ష 13 డిసెంబర్ 2025న జరుగుతుందని జవహర్ నవోదయ విద్యాలయ సమితి వారు ఒక ప్రకటనలో విడుదల చేసినట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం 5వ తరగతి చదువుతున్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఇంగ్లీష్, తెలుగు మీడియం విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వెంటనే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పూర్తి వివరాలను బ్రిలియంట్ నవోదయ కోచింగ్ సెంటర్ సారపాక నందు 9866283566ను సంప్రదించాలని తెలిపారు.

## చిన్ననాటి స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం



**ప్రజాపక్షం/జూలూరుపాడు :** చిన్ననాటి కాలంలో వారితో పాటు చదువుకున్న మిత్రుడు ఇటీవల గుండెపోటుతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి తోటి విద్యార్థులు ఆదివారం ఆర్థిక సహాయం అందజేశారు. జూలూరుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 19871990 సంవత్సరంలో వారితో పాటు విద్యను అభ్యసించిన మలకం వెంకటేశ్వర్లు ఇటీవల అనంతారం గ్రామంలో గుండెపోటుతో మృతి చెందాడు. దీంతో అప్పట్లో వెంకటేశ్వర్లుతో చదువుకున్న మిత్రులందరూ వెంకటేశ్వర్లు కుమారైల పేరుల మీద ఉన్నత చదువుల కొరకు రూ 60వేలు ఫిక్స్డ్ డిపాజిట్ చేయించారు. భార్యకు రూ 5వేలు, 25 కేజీల బియ్యం అందించారు. అదే విధంగా మరొక మిత్రుడు గుండెపుడి గ్రామానికి చెందిన చిలుకూరి పాపారావు అనారోగ్యం కారణంగా బాధపడుతున్నాడు అన్న విషయం తెలుసుకుని మిత్రుడు స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఈకార్యక్రమంలో జూలూరుపాడు రమ్య కేబుల్ అధినేత నారా శ్రీను, సిరంశెట్టి రామారావు, వేల్పుల గోపాలకృష్ణ, కిషోర్, కృష్ణార్జునరావు, జోగారావు, అనుమల్ల శ్రీను, మంగమూడి నాగేశ్వరరావు, వెచ్చ రమేష్, గుమ్మడిదల శ్రీను, మద్దిబోయిన చిన్న వెంకటేశ్వర్లు, కత్రం స్వామి పాల్గొన్నారు.

## సిపిఐ మండల టౌన్ కార్యదర్శిగా మారిశెట్టి



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ) నేలకొండపల్లి మండల టౌన్ కార్యదర్శి గా మారిశెట్టి వేంకటేశ్వరరావు ఎన్నికయ్యారు. ఆదివారం మండల కేంద్రంలోని కర్నాటి కృష్ణయ్య భవనం వద్ద టౌన్ శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీపీఐ టౌన్ కార్యదర్శి గా మారిశెట్టి వేంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శి గా కాశబోయిన అయోధ్య, షేక్ అబ్దుల్ సలాం ను ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శాఖ లో పలు తీర్మానాలను ఆమోదించారు. ఈ సందర్భంగా శాఖ కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు మాట్లాడారు. పార్టీ పునాదులు ప్రజా పోరాటాల పై ఆధారపడి ఉంటాయి అని తెలిపారు. ప్రజాసమస్యలపై జనాన్ని సమీకరించి నిరంతరం పోరాటాలు చేయాలని సూచించారు. సీపీఐ తో పాటు ప్రజాసంఘాల నిర్మాణం పటిష్టం చేయాలన్నారు. గ్రామ శాఖ లు, పట్టణ, మండల కమిటీ లు బలంగా ఉంటేనే పార్టీ బలోపేతం అవుతుందని తెలిపారు. ఈ సమావేశంలో చేన్నబోయిన మల్లయ్య, ఎచ్చెర్ల గౌరి శంకర్, తమ్మిశెట్టి మమతా, వేంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు ఆశీర్వాదం



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** మండల పరిధిలోని తాళ్లగొమ్మూరు శ్రీ సత్యనారాయణ స్వామి ఫంక్షన్ హాల్ నందు కోయగూడెం మాజీ సర్పంచ్ తుపాకుల రామలక్ష్మీ, రవి దంపతుల ఏకైక పుత్రిక అపర్ణ, అవిన్‌ల రిసెప్షన్ వేడుకకు మాజీ జెడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత, రామ కొండారెడ్డి దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి, ఆత్మీయ శుభాకాంక్షలు తెలిపారు. వారితో పాటు ఇరవెండి మాజీ సర్పంచ్ కోర్స లక్ష్మీ, బంధుమిత్రులు పాల్గొన్నారు.